



# ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక : 121,చీఫ్ ఎడిటర్ : వి.శివ కృష్ణ, వెల : 02,సోమవారం, తేదీ : 31-08-2026


## హుజూర్‌నగర్‌లో

# బీఆర్ఎస్ V/S బీఆర్ఎస్...!

### – సమన్వయకర్త లోపం కళ్లకు కట్టినట్టేనా..?

### – పార్టీలో అంతర్గత విభేదాలపై కార్యకర్తల్లో ఆందోళన

**హుజూర్‌నగర్,ఆగస్టు 30,ప్రజా న్యూస్ నెట్వర్క్ :** నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాల్సిన సమయంలో నాయకుల మధ్య కనిపిస్తున్న విభేదాలు కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి. గత ఎన్నికల అనంతరం పార్టీకి నియోజకవర్గంలో నాయకత్వ లోటు ఏర్పడిన నేపథ్యంలో, పార్టీని తిరిగి బలోపేతం చేయడానికి అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన శానంపూడి సైదిరెడ్డి పార్టీ మారడంతో హుజూర్‌నగర్‌లో పార్టీ పరిస్థితిపై కార్యకర్తల్లో అయోమయం నెలకొన్న నేపథ్యంలో, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఒంటెద్దు నరసింహారెడ్డిని నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.అయితే సమన్వయకర్తగా ఉన్న నాయకత్వం కార్యకర్తలకు, ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉందనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో సుమారు ఐదు నెలల క్రితం కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పిల్లుట్ల రఘు బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఆశలు కలిగించింది.




### పార్టీని బలోపేతం చేయడానికి రఘు ప్రయత్నిస్తున్నారా?

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకుంటూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న పిల్లుట్ల రఘు.. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి పనిచేయాలని పలు సమావేశాల్లో పిలుపునిస్తున్నట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.అయితే మరోవైపు నియోజకవర్గంలో ఒక నాయకుడు నిరుద్యోగ సదస్సు నిర్వహిస్తే, మరో నాయకుడు రైతు సదస్సు నిర్వహించడం వంటి కార్యక్రమాలు పార్టీ అంతర్గత సమన్వయంపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### అసలు సమన్వయం ఎక్కడ?

#### బీఆర్ఎస్‌లో బీఆర్ఎస్ పోరు ఎందుకు?

నాయకులు వేర్వేరుగా కార్యక్రమాలు నిర్వహించడం వెనుక కారణం ఏమిటి?
సమన్వయకర్తగా ఉన్న నాయకత్వం ఎందుకు జోక్యం చేసుకోవడం లేదు?
నాయకులను ఒకచోట కూర్చోబెట్టి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఎవరిది?
పార్టీ శ్రేణులు రెండు వర్గాలుగా కనిపించే పరిస్థితికి ముగింపు ఎప్పుడు?
అనే ప్రశ్నలు ప్రస్తుతం హుజూర్‌నగర్ రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.

### బీసీ నాయకత్వానికి ప్రాధాన్యత ఎక్కడ?

నియోజకవర్గంలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే అభిప్రాయాలు కూడా పార్టీ శ్రేణుల్లో వినిపిస్తున్నాయి. సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

రఘు పరిస్థితి ఏంటి?

పార్టీని బలోపేతం చేసేందుకు ముందుకు వస్తున్న పిల్లుట్ల రఘుకు పార్టీలో పూర్తి స్థాయి సహకారం లభిస్తుందా? ఆయనతో కలిసి పనిచేయడానికి ఇతర నాయకులు ముందుకు వస్తారా? అనే ప్రశ్నలు కూడా కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి.

గతంలో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేసిన రఘు, భవిష్యత్తులో అవకాశం వస్తే తనకు అండగా ఉండాలని కోరుతూ పార్టీ శ్రేణులతో కలిసి పనిచేయాలని ప్రయత్నిస్తున్నట్లు ఆయన వర్గాలు చెబుతున్నాయి.

అధిష్ఠానం జోక్యం చేసుకోవాలి

హుజూర్‌నగర్‌లో నెలకొన్నట్లు చెబుతున్న అంతర్గత విభేదాలకు వెంటనే తెరదించాలని, నాయకులు–కార్యకర్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమన్వయం చేయాలని బీఆర్ఎస్ అధిష్ఠానాన్ని పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు. పార్టీ బలపడాలంటే నాయకులంతా ఒక్కతాటిపైకి రావాలి.వర్గపోరుకు ముగింపు పలికి.. కార్యకర్తలకు భరోసా ఇవ్వాలి.హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ భవిష్యత్ రాజకీయ ప్రయాణం ఏ దిశగా సాగుతుందో వేచి చూడాల్సిందే.

---

#### రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు

## అభివృద్ధి చేస్తున్నాం




- వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడి

ఢిల్లి : రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకం : ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు

---

### మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్

## అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

- రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు
- మంత్రుల శాఖలను మార్చే పనిలో సీఎం, పీసీసీ వర్గాలు
- సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్



ఢిల్లి : రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా? అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేలోపే మంత్రి మండలి విస్తరణ, ప్రక్షాళనకు సీఎం సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడిచిన నాలుగైదు రోజులుగా రేవంత్ రెడ్డి తన జట్టులో మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలు, సామాజిక సమీకరణాలను ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కొనసాగుతున్న జాప్యం, సీడబ్ల్యూసీ సమావేశం సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా భేటీ కావడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. నాలుగైదు రోజులుగా సీఎం కసరత్తు చేస్తుండడం లాంటి తాజా రాజకీయ పరిణామాలను చూస్తే మంత్రివర్గ విస్తరణతో పాటు ప్రక్షాళన ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత మంత్రుల శాఖల్లోనూ పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. దాదాపు మంత్రుల అందరి శాఖలను మార్చే పనిలో సీఎం ఉన్నట్లు పీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. మిగతా..2లో

---

### నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'.. సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ



- కాంగ్రెస్ సర్కార్ వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు పరం చేయడానికి కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.
- ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే తాము పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్, ఆగస్టు 30: నగరం నడిబొడ్డున మరో భారీ భూ కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రేవంత్ సర్కార్ రూ.87 కోట్లకే ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తాము పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. మిగతా..2లో

---

## ఏపీలో ప్రభుత్వం అనేది ఉందా?'



ఒకవైపు రాష్ట్రంలో వర్షాలు పడటం లేదని, కరువు నెలకొందని, మరొకవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు.

'రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు.. కరువు నెలకొంది, రోజుకు 10 సార్లు కరెంట్‌పోతుంది.

విశాఖపట్నం: ఏపీలో ఎక్కడ చూసినా అనిశ్చితి పరిస్థితే కనిపిస్తోందని, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా? అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. ఒకవైపు రాష్ట్రంలో వర్షాలు పడటం మిగతా..2లో

---

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్



- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్
- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత
- కాంగ్రెస్ ఒక మహాసముద్రమని, అభిప్రాయాలు చెప్పే స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్య

హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. మిగతా..2లో

ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక

సోమవారం 31-08-2026

మొదటి పేజి తరువాయి

### మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

## రేపు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం

ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## రాయలసీమ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్

సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.చేసిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.

## ఏపీలో ప్రభుత్వం అనేది ఉందా?'

లేదని, కరువు నెలకొందని, మరొకవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం మధ్యతరగతి ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నా, కూటమి పాలకులు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(ఆదివారం) విశాఖపట్నం నుంచి మీడియాతో మాట్లాడిన బొత్స.. రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం ఉంటే, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యక్తిగత ఆరోపణలతోనే కాలక్షేపం చేస్తుందని ధ్వజమెత్తారు. 'రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు.. కరువు నెలకొంది, రోజుకు 10 సార్లు కరెంట్‌పోతుంది. విద్యుత్ సమస్యపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు. డీఎస్సీలో పరీక్షలు రాయకుండానే ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకుంది. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. జీవోలు ఇవ్వడం.. రద్దు చేయడం ఏంటి?, గ్యాస్ రూ. 937.. మధ్య తరగతి ప్రజలు ఎలా బ్రతకాలి?, అన్నపూర్ణ లాంటి ఏపీలో కిలో బియ్యం రూ. 70 ఉందిరాష్ట్రంలో చంద్రబాబులా అందరూ డబ్బులొన్న వాళ్లు ఉండరు. ధరలు పెరిగినట్లు తలసరి ఆదాయం పెరుగుతుందా?, పంచదార కేజీ రూ. 75 ఎలా కొనాలి?, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగితే ప్రజలు ఎలా బతకాలి. రాష్ట్రంలో క్రైం పెరిగింది. హత్యలు, అత్యాచారాలు, గంజాయి ఇవే రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు, కరువు నెలకొంది. పబ్లిక్ మీటింగ్‌ల్లో చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. టైం పాస్ చేయడానికి చంద్రబాబు అరకు రావాలా?, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా?' అని ప్రశ్నించారు బొత్స.

## నేపాల్‌లో విరిగిపడిన భారీ మంచు కొండ

ఢిల్లీ : నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో ఊహించని రీతిలో పెను విపత్తు సంభవించడం తెలిసిందే. ఆ జలప్రళయం 700కి పైగా ప్రాణాలను బలిగొంది. సహాయక చర్యలు కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన ప్రవాహం ఓ ప్రాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, రాళ్ల వరద సృష్టించిన బీభత్సం వివరాలను శాస్త్రవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. వారి కథనం ప్రకారం, లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వత శ్రేణిలో సుమారు 16,700 అడుగుల ఎత్తు నుంచి ఓ భారీ మంచు శిఖరం విరిగిపడింది. దాదాపు 1.5 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ మంచు పర్వతం, భారీగా రాళ్లు, మట్టి సహా సమీపంలోని నదిలో కుప్పకూలింది. దీంతో నదిలో సుమారు 300 అడుగుల ఎత్తున ఓ రాకాసి అల ఏర్పడింది. ఈ భీకర ప్రవాహం అసాధారణ వేగంతో పర్వత లోయల గుండా ప్రయాణించింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, బురద, రాళ్ల మిశ్రమ ప్రవాహం ధాటికి దాని మార్గంలోని గిరాంగ్ పోర్ట్ అనే ప్రాంతం పూర్తిగా జలసమాధి అయింది. క్షణాల్లోనే ఈ ప్రాంతం రూపురేఖలు లేకుండా సర్వనాశనమైందని శాస్త్రవేత్తలు వివరించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### భారత్- ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్- యురేనియం సరఫరా,

## యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్లుగా ఉండగా, దీనిని 2030 నాటికి ఏకంగా 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. మైనింగ్, పర్యటకం, సంస్కృతి, విద్య, ఆయుర్వేదం తదితర కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరు దేశాలు 11 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో కూడా సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇక్కడ ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా (లాంగ్ టర్మ్ సప్లై) యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి. డిజిటల్ చెల్లింపుల రంగంలో కూడా భారత్‌కు కీలక పురోగతి లభించింది. ఇక్కడ భారత్‌కు చెందిన ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నేషనల్ ఇంటర్‌బ్యాంక్ ప్రాసెసింగ్ సెంటర్ జేఎస్‌సీ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా భారతీయ యూపీఐ యాప్స్‌ను ఉపయోగించే వారు ఉజ్బెకిస్థాన్‌లోని ఖ్మా= నేషనల్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వ్యాపార చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడుతుంది.

## రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేస్తున్నాం

ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం : చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

### కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి..

## అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్



"కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

## నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'.. సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ

మొదటి పేజి తరువాయి



దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన రేవంత్ సర్కార్.. రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయింది. రూ.500 కోట్ల విలువ చేసే ఆయిల్‌ఫెడ్ భూములను కేవలం రూ.87 కోట్లకు ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైంది' అని హరీశ్ లేఖలో రాసుకొచ్చారు. ఆ సొమ్మును చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగానే ఉందని, అయినా వారిని కాదని ప్రైవేటు వ్యక్తులకై భూములను ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పేదల పొట్టగొట్టి పెద్దలకు పల్లీలు, బఠాణీల్లా వేల కోట్ల రూపాయల భూములు పంచుతోందని ఘాటు విమర్శలు చేశారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా.. కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలోకి తొక్కారని ధ్వజమెత్తారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఎ జాబితాలో పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం కారుచౌకగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తోందని ఫైరయ్యారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి శ్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దుచేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల సొత్తును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.. ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది.

### భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలు

విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు.

### ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళిక

విశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది.

### పరిశోధన, శిక్షణకు పెద్దపీట

వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల



సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టినల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

## మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ - అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించేందుకు కొందరు మంత్రులు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ : ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండగా, ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తే మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. దీంతో మొత్తం మూడు నుంచి నాలుగు బెర్తులు అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల వారికి ఈసారి అవకాశం : ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఈసారి అవకాశం కల్పించే



విషయం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రి పదవిపై ఆసక్తి చూపుతుండడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో కేబినెట్‌లోకి తీసుకుని, స్పీకర్ పదవిని మరో నేతకు అప్పగిస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఏఐసీసీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి పేరు ప్రతిపాదనకు వస్తే సమీకరణాలు మారే అవకాశం ఉందంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళతామని సీఎం పదే పదే చెబుతున్నారు. దీంతో ఆయనకు మంత్రి మండలిలో స్థానం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరును పరిశీలించే అవకాశం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ : ఈ ఏడాది నవంబర్ గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈరవత్రి అనిల్‌ను ముందుగానే కేబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా సీఎం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ నడుస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్ ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది. ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే కేబినెట్ విస్తరణతో పాటు స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త వారికి అవకాశం ఇలా భారీ స్థాయిలో మార్పులు చేర్పులకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష- ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్

మొదటి పేజి తరువాయి




విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

### రాజస్థాన్ లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు. తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### 'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

### నీట్ యూజీ పేపర్ లీక్ వివాదం

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్ టీఏ) మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షలో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్ లీక్ లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

## ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించకపోవడం విచారకరం

### సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కీలక వ్యాఖ్యలు- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సూచన

ఢిల్లీ : సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రముఖ న్యాయకోవిదులను నియమించాలనే వాదనను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆదివారం బలపరిచారు. ఇలా చేయడం వల్ల ప్రతిభావంతులతో సుప్రీంకోర్టు ధర్మాసనం వైవిధ్యభరితంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రముఖ న్యాయకోవిదులు న్యాయ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (3)(సీ) ప్రకారం ఇటువంటి నియామకానికి వీలున్నప్పటికీ, గత 76 ఏళ్లలో హైకోర్టు న్యాయమూర్తులు లేదా ప్రాక్టీసింగ్ న్యాయవాదులు తప్ప మరెవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాకపోవడం విచారకరమని అన్నారు. ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో జస్టిస్ భూయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

### రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది అదే!

"సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా న్యాయకోవిదుడిని (న్యాయశాస్త్ర నిపుణుడు) నియమించడానికి మన రాజ్యాంగంలో అవకాశం ఉన్నప్పటికీ, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు దాటినా ఇప్పటివరకు అటువంటి నియామకం జరగలేదు. ఒక విశిష్ట న్యాయకోవిదుడు కోర్టుకు గొప్ప విలువను తీసుకురాగలరు. తన



పాండిత్యంతో, అత్యున్నత స్థాయిలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణనీయమైన కృషి చేయగలరు. ప్రముఖ న్యాయకోవిదులు, న్యాయ పండితుల భాగస్వామ్యం సుప్రీంకోర్టు పనితీరుపై కీలక ప్రభావాన్ని చూపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో జడ్జీలుగా న్యాయశాస్త్ర నిపుణులు ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. అయితే కేంద్ర ప్రభుత్వం లేదా కొలీజియం ఈ అంశాన్ని ఇప్పటివరకు పరిశీలించలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపిక కావడానికి అవసరమైన లోతైన పరిజ్ఞానం భారతీయ న్యాయకోవిదులకు లేదని వారు భావిస్తున్నారు."

### జస్టిస్ ఉజ్జల్ భూయాన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి

### అదే ఆనవాయితీగా వస్తోంది : జస్టిస్ ఉజ్జల్ భూయాన్

సాధారణంగా హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి లేదా ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు జడ్జీగా నియమించడం ఆనవాయితీగా వస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో బార్ అసోసియేషన్ నుంచి నేరుగా నియామకాలు జరిగాయని, ఆ నియమకాలు అద్భుతమైన ఫలితాలను ఇచ్చాయని గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ న్యాయకోవిదులు ఎవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ న్యాయకోవిదులు సుప్రీంకోర్టులో భాగమై ఉంటే గణనీయమైన కృషి చేయగలిగే అద్భుతమైన మేధావులు న్యాయ రంగంలో ఉండేవారని అభిప్రాయపడ్డారు. "సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయ నిర్ణయాధికార సంస్థ మాత్రమే కాదు. అది దేశానికి నైతిక, చట్టపరమైన, రాజ్యాంగపరమైన అంతరాత్మ సంరక్షకురాలు. సుప్రీంకోర్టు సాంకేతిక అంశాలకు అతీతమైనది. ప్రతిభావంతులైన న్యాయమూర్తులతో ధర్మాసనాన్ని వైవిధ్యభరితంగా మార్చడానికే విశిష్ట న్యాయవేత్త అనే నిబంధనను ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తిని విశిష్ట న్యాయవేత్తగా గుర్తించడానికి, అతను కోర్టు ముందు న్యాయవాద వృత్తిని చేపట్టాల్సిన అవసరం లేదు. లాయర్లు, జడ్జీలను న్యాయకోవిదులుగా వర్గీకరించగలిగినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(3) ప్రకారం ఈ పదాన్ని ఆ రెండు వర్గాలకు మించి విస్తరించాలి. చట్టంలో నైపుణ్యం ఉన్న లేదా చట్ట రంగంలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తిని న్యాయకోవిదుడిగా పిలవడానికి అర్హత ఉంటుంది. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా నామినేట్ కావడానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం కనీసం అధికారిక న్యాయశాస్త్ర డిగ్రీ కూడా అవసరం లేదు. న్యాయ పండితులకు ఆచరణాత్మక అనుభవం కొరవడిందన్న వాదనను అవాస్తవం. అమెరికా, బ్రిటన్, కెనడా, కెన్యా వంటి పలు దేశాల్లో ప్రముఖ న్యాయకోవిదులు రాజ్యాంగ న్యాయస్థానాల జడ్జీలుగా నియమితులవుతున్నారు" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు.

యూనివర్సిటీల గురించి కీలక వ్యాఖ్యలు

ప్రశ్నించే, స్వేచ్ఛగా ఆలోచించే సంస్కృతి విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోనే ప్రారంభం కావాలని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం ఒక తరం నుంచి మరొక తరానికి జ్ఞానాన్ని అందించేవిగా మాత్రమే ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అవి విద్యార్థులకు స్వతంత్రంగా ఆలోచించడానికి, ప్రశ్నించడానికి సహాయపడాలని తెలిపారు. స్వేచ్ఛను, భిన్నత్వాలను నిజంగా గౌరవించే ప్రజాస్వామ్యాన్ని సమాజం కోరుకుంటే దానికి పునాది విశ్వవిద్యాలయాల్లోనే వేయాలని పేర్కొన్నారు.

## సాయిబాబా నగర్ డివిజన్‌లో సొంత నిధులతో సి సి రోడ్ల నిర్మాణం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
కుత్బుల్లా పూర్ నియోజకవర్గం 292 సాయిబాబా నగర్ డివిజన్‌లోని మోడీ బిల్డర్స్ ఎఫ్ జి బ్లాక్‌లో స్థానికులు తమ సొంత నిధులత చేపడుతున్న సి సి రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు .ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు ముఖ్య అతిథులుగా హాజరై వారి చేతుల మీదుగా సి సి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా కొలన్ హనుమంత్ రెడ్డి మన్నె రాజు స్థానికులను అభినందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా వారు తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించారు.అనంతరం ఎఫ్ జి బ్లాక్‌కు చెందిన పలువురు టిఆర్ఎస్ నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కొలన్ హనుమంత్ రెడ్డి మన్నె రాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో: టీ. శివ రామ కృష్ణ, బి. రాజేష్, ఎం. భూలక్ష్మి, ఎం. వీˆరయ్య, టీ. శివ కుమార్, డి. నరసింహ చారి, కె. లోకేష్, కె. మంజీల, బి. లక్ష్మి, బి. సీత, టీ. సంధ్య రాణి, బి. వినయ్ కుమార్, సూర్య నారాయణ రాజు, ఆనంద్ వర్మ, సాగర్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు హరి కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, డివిజన్ మైనార్టీ అధ్యక్షులు యాసిన్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురువా రెడ్డి, కరణ్, రామచంద్ర, నాగశిరోమణి, శైలజ, శోభ, రాజు చారి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారానికి, స్థానిక అభివృద్ధి పనులకు సహకరించేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు.

## దుండిగల్ పోచమ్మ తల్లి బోనాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 30 (ప్రజా న్యూస్ నెట్‌వర్క్):**
దుండిగల్‌లో శ్రీ రాజరాజేశ్వర పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రజలు ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, డివిజన్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, ప్రేమ్, ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేతుల మీదుగా డెంట్రిక్స్ డెంటల్ హాస్పిటల్' ప్రారంభం



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్ :**
జీడిమెట్ల డివిజన్ 132 సుచిత్ర చౌరస్తా సమీపంలో డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "డెంట్రిక్స్ డెంటల్ హాస్పిటల్" ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు కోల శ్రీకాంత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్**
ఐడిపిఎల్ చౌరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ కులస్తులకే పరిమితమైన నాయకుడు కాదని, సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం అందించేందుకు పోరాడిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.అనంతరం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నిర్వాహకులు, స్థానిక కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్దార్ పాపన్న గౌడ్ కమిటీ చైర్మన్ నందనం దివాకర్ అధ్యక్షులు గంగా శ్రీనివాస్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ ఆనంద్ గౌడ్ , ప్రభా గౌడ్ జయ టీ నర్సింగరావు గౌడ్, బుర్ర మణికంఠ గౌడ్, మీ శ్యామనారాయణ గౌడ్, ప్రభు, సంతోష్, సురేష్ గౌడ్, భూషణం గౌడ్, సంజు గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్, అనిల్, శివ గౌడ కుల పెద్దలు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు, కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళు లు అర్పించారు.

## కోదాడలో భగ్గుమన్న ఆందోళన.. అరెస్టులతో ఉద్రిక్తత

### సీఐ సస్పెన్షన్, ఎమ్మెల్యే రాజీనామాకు డిమాండ్.. 24 గంటల్లో చర్యలు లేకుంటే ఉద్యమం ఉధృతం





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** కోదాడ పట్టణంలో సీఐను సస్పెండ్ చేయాలని, ఎమ్మెల్యే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. సీఐకు వ్యతిరేకంగా, ఎమ్మెల్యే రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనకారులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకుని పలువురిని అరెస్ట్ చేశారు. దీంతో కోదాడ పట్టణంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిరసనకారుల అరెస్టు తీరును తెలంగాణ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్న వారిని అరెస్ట్ చేయడం ద్వారా సమస్య పరిష్కారం కాదని, ప్రజల ఆవేదనను ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోదాడలో చోటుచేసుకున్న పరిణామాలపై వెంటనే సమగ్రంగా పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీఐపై 24 గంటల్లోగా చర్యలు తీసుకోకపోతే ప్రస్తుత నిరసనను మరింత విస్తృతం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని శ్రీకాంత్ యాదవ్ హెచ్చరించారు. అవసరమైతే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి నివాసాల ముట్టడికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా పోలీసు చర్యలతో ఆందోళనలను అణచివేయాలని ప్రయత్నిస్తే ఉద్యమం మరింత బలపడుతుందని అన్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని, ప్రజల్లో నెలకొన్న ఆందోళనకు కారణమైన అంశాలను పరిశీలించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. మరోవైపు నిరసన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై పట్టణంలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా చర్యలు చేపట్టారు. సీఐపై చర్యలు, ఎమ్మెల్యే రాజీనామా డిమాండ్లతో ప్రారంభమైన ఆందోళన అరెస్టుల వరకు వెళ్లడంతో కోదాడలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ అంశంపై అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## గిరిజన అధికారిని కించపరిచే వ్యాఖ్యలపై కోదాడలో నిరసన

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** కోదాడలో గిరిజన వర్గానికి చెందిన సీఐ శివశంకర్ నాయక్‌ను అవమానించేలా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ గిరిజన సంఘాల నాయకులు ఆందోళన నిర్వహించారు. సీఐపై చేసిన వ్యాఖ్యలు గిరిజన సమాజాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులు నిర్వహిస్తున్న ఒక పోలీసు అధికారిపై వ్యక్తిగతంగా, సామాజికంగా అవమానకరంగా మాట్లాడటం సరికాదని, ప్రజా ప్రతినిధిగా పనిచేసిన వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గిరిజన సంఘాల నాయకులు అన్నారు. గిరిజన అధికారులను కించపరిచే వ్యాఖ్యలు చేయడం వల్ల గిరిజన సమాజంలో ఆవేదన, ఆగ్రహం నెలకొంటుందని పేర్కొన్నారు. ఇటువంటి వ్యాఖ్యలను గిరిజన సంఘాలు ఏమాత్రం సహించబోవని స్పష్టం చేశారు. భవిష్యత్తులో గిరిజన సమాజాన్ని లేదా గిరిజన అధికారులను లక్ష్యంగా చేసుకుని అవమానకర వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. సంబంధిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని గిరిజన సమాజానికి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలను కూడా సహించేది లేదని, గిరిజన హక్కులు, గౌరవం కోసం సంఘాలు ఐక్యంగా పోరాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలోత్ సైదా నాయక్, చైతన్య నాయక్, రవి నాయక్, రాజు నాయక్ తదితర గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కోదాడ బంద్‌కు నేడు సంపూర్ణ మద్దతు ఇవ్వాలి: బొల్లం మల్లయ్య యాదవ్

### బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు పోరాటం.. బంద్‌ను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** కోదాడ లో పాన్ డబ్బా నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళ గంధం కనక మహాలక్ష్మిపై కోదాడ పట్టణ సీఐ దౌర్జన్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న కోదాడ బంద్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలో మార్నింగ్ వాక్ సందర్భంగా ప్రజలను కలుసుకుని బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. 30 ఏళ్లుగా పాన్ డబ్బా నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సామాన్య ప్రజల జీవనాధారాలకు ఇబ్బంది కలిగించే చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. బాధిత మహిళ కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. నేడు నిర్వహించే కోదాడ బంద్‌కు వ్యాపారులు, ప్రజలు, ప్రజాసంఘాలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. సమస్యను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని మల్లయ్య యాదవ్ తెలిపారు.

## అయ్యప్ప ఆలయ నూతన కమిటీ బాధ్యతల స్వీకారం

### భక్తుల సౌకర్యాలు, ఆలయ అభివృద్ధికి ప్రాధాన్యం



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** కోదాడ పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలో నూతన ఆలయ పాలక కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి, నిత్య పూజా కార్యక్రమాల నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు రాబోయే మండల కాలానికి అవసరమైన ఏర్పాట్లపై నూతన కమిటీ ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపింది. నూతన కమిటీ అధ్యక్షుడిగా చల్లా రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా కొత్తూరు పూర్ణచంద్రరావు, కోశాధికారిగా ఎదలాపురం శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా దంతాల నాగయ్య, సురభి నరసయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, గజ్జి సోమేశ్వరరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, నరగాని శంకర్ గౌడ్, కందరబోయిన వీరస్వామి, ఓరుగంటి శ్రీనివాస్, బొరడి రాము తదితరులు, సహాయ కార్యదర్శులుగా బాడిసే సత్యం, బిక్షమయ్య, నరసింహారావు, వెంకటేశ్వర్లు, కొత్తూరు శ్రీనివాసరావు, హనుమంతరావు, కంచు సైదులు, యాద వెంకటేశ్వర్లు తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ పవిత్రతను కాపాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, ఆలయ సమగ్ర అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కుసుమ వెంకటరత్నం, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, ఆలయ అర్చకులు, భక్తులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసమే కోదాడ బంద్

### ప్రశాంతమైన పట్టణంలో అశాంతి సృష్టించడం సరికాదు: కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు





**సూర్యాపేట జిల్లా, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** ఎవరి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పట్టణ బంద్‌కు పిలుపునిచ్చారో కోదాడ పట్టణ ప్రజలకు స్పష్టంగా తెలుసని కాంగ్రెస్ నాయకుడు రావెళ్ల కృష్ణారావు అన్నారు. ప్రశాంతంగా సాగుతున్న పట్టణ జీవనాన్ని బంద్ పేరుతో అశాంతికి గురిచేయడం, సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులు, రోజువారీ కూలీలు, మధ్యతరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉదయం నుంచి తమ పనులకు వెళ్లే ప్రజలు, వ్యాపారాలు నిర్వహించుకుంటూ కుటుంబాలను పోషించుకునే చిరు వ్యాపారులు బంద్ కారణంగా ఆర్థికంగా నష్టపోయారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం సాధారణ ప్రజల జీవనాన్ని ఇబ్బందులకు గురిచేయడం సరికాదని స్పష్టం చేశారు. మరోవైపు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి రహదారులు, మౌలిక వసతులు, ప్రజా అవసరాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధిని అడ్డుకునే విధంగా రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడం ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు. గత పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదవులు, పోస్టింగుల విషయంలో జరిగిన వ్యవహారాలపై నియోజకవర్గ ప్రజలకు అన్నీ తెలుసని విమర్శించారు. ప్రస్తుతం గ్రామపంచాయతీలు, మున్సిపల్ పాలకవర్గాలు ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్నాయని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా ప్రజాసేవకు ప్రాధాన్యం ఇస్తున్నాయని పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న కోదాడలో బంద్‌ల పేరుతో రవాణా వ్యవస్థను, వ్యాపార కార్యకలాపాలను, ప్రజల రోజువారీ జీవితాన్ని అడ్డుకోవడం ఏ విధమైన ప్రజా ప్రయోజనమో బంద్‌కు పిలుపునిచ్చిన వారు ప్రజలకు సమాధానం చెప్పాలని రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలని, అయితే సామాన్య ప్రజలు, చిరు వ్యాపారులు, కూలీల జీవనోపాధికి నష్టం కలిగించే విధంగా బంద్‌లు నిర్వహించడం మానుకోవాలని హితవు పలికారు. ప్రజల ప్రశాంత జీవనం, పట్టణ అభివృద్ధి, వ్యాపార వర్గాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీలు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

## హుజుర్ నగర్‌లో ఘనంగా గంగమ్మ జాతర

### భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. భారీగా పాల్గొన్న మున్సిపల్ పాలకవర్గం, యాదవ సంఘం పెద్దలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :**
హుజుర్ నగర్ పట్టణంలో ఆదివారం గంగమ్మ జాతరను యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా నిర్వహించిన ఈ జాతరకు హుజుర్ నగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు, మహిళలు, యువత, యాదవ సంఘం పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు అమ్మవారిని ప్రార్థించారు. మహిళలు పూజించిన గంపలు, బోనాలతో జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కార్యక్రమానికి హుజుర్ నగర్ మున్సిపల్ పాలకవర్గం పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్లు కోడి జ్యోతి ఉపేందర్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, పులిచింతల వెంకటరెడ్డి, అట్లూరి మంజుల, హరిబాబు, ప్రవీణ్, చంద్రశేఖర్ తదితరులు గంగమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం పెద్దలతో కలిసి జాతర ఏర్పాట్లలో భాగస్వాములై భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. గంగమ్మ జాతరను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ద్వారా హుజుర్ నగర్ పట్టణంలో ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ జాతరను నిర్వహించడం పట్ల యాదవ సంఘం పెద్దలు, పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. జాతర సందర్భంగా భక్తుల రాకతో ప్రాంతం సందడిగా మారింది. గంగమ్మ తల్లి ఆశీస్సులతో హుజుర్ నగర్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు కోడి జ్యోతి ఉపేందర్, వల్లపుదాసు కృష్ణ గౌడ్, పులిచింతల వెంకటరెడ్డి, అట్లూరి మంజుల, హరిబాబు, ప్రవీణ్, చంద్రశేఖర్, యాదవ సంఘం పెద్దలు, మహిళలు, యువత, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





ప్రజా న్యూస్ నెట్ వర్క్ దినపత్రిక
సోమవారం 31-08-2026

# కోమటికుంటలో వైభవంగా బోనాల పండుగ

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించిన గ్రామస్తులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పాలకవీడు మండలం కోమటికుంట గ్రామంలో ఆదివారం బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండుగ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడగా, గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొనాలని అమ్మవారిని వేడుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. గ్రామ సర్పంచ్ వడిత్య సునీత కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ ప్రతి సంవత్సరం బోనాల పండుగను ఐకమత్యంతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాథ శరణాలయంలో చిన్నారుల నడుమ 'జాన్విక' జన్మదిన వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా చిన్నారి జాన్విక మ్యాజిక్ షో




**నెల్లూరు 30 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :**
జగదీష్ నగర్ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాచపాలెం రఘు–విజయ దంపతుల మనవరాలు దువ్వూరి వెంకట నారాయణ–రష్మీ వెంకట్ ల ముద్దుల తనయ చిరంజీవి దువ్వూరి జాన్విక 6వ జన్మదిన వేడుకలు ఆదివారం ఏసి నగర్‌లోని గీతామయి అనాథ బాలల ఆశ్రమంలో అత్యంత వేడుకగా జరిగాయి ఆర్భాటాలకు దూరంగా సమాజ సేవే ధ్యేయంగా అనాథ చిన్నారుల మధ్య ఈ వేడుకలను నిర్వహించడం పట్ల స్థానికులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.?ఉదయం 10:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసిన నెల్లూరు నగర మేయర్ శ్రీమతి దేవరకొండ సుజాత గారు చేతుల మీదుగా ఆశ్రమ విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రి మరియు మిఠాయిలు పంపిణీ చేసి వారి చదువుకు తమ వంతు ప్రోత్సాహాన్ని అందించారు. తదనంతరం మేయర్ చేతుల మీదుగానే పెద్ద మామిడి మొక్కలను ఆశ్రమం కు అందజేశారు తదుపరి ఈ వేడుకల్లో చిన్నారి జాన్విక స్వయంగా ప్రదర్శించిన మ్యాజిక్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, ఆశ్రమ చిన్నారులను ఎంతగానో అలరించడమే కాకుండా వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అనంతరం జాన్విక చేతుల మీదుగానే ఆశ్రమ పిల్లలందరికీ కడుపారా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి వారితో కలిసి సమయం గడిపారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరవరాయప్ప, మురళి మోహన్ రాజు ఎ. జయరాములు సుగుణ దుర్గంపాటి పద్మజ, అరుణ అరవ ప్రవీణ్ కుమార్, మహమ్మద్ నగ్మ సోనా కృష్ణ జశీనయ్య గీతామయి బాల భవన్ ఫౌండర్ తమ్మినేని పాండు తదితరులు హాజరై చిన్నారి జాన్వికను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు విశేషంగా పాల్గొని విజయవంతం చేశారు.

# సోమశిల జలాశయం నీ పరిశీలించిన కాంప్రహెన్సివ్ డ్యాం సేఫ్టీ ఎవాల్యూషన్ కమిటీ

**అనంతసాగరం 30 ప్రజాన్యూస్ నెట్ వర్క్ :**
నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలంలోని సోమశిల జలాశయాన్ని డ్యాం సేఫ్టీ రివ్యూ కమిటీ అధికారులు శుక్రవారం పరిశీలించారు. జలాశయం భద్రత, డ్యాం నిర్మాణ పరిస్థితి, నీటి నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా డ్యాం మ్యాప్‌ను పరిశీలించి, డ్యాం సేఫ్టీకి సంబంధించిన వివిధ అంశాలను అధికారులు పరిశీలించారు. జలాశయం ప్రస్తుతం సురక్షితంగా ఉందా, భవిష్యత్తులో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించారు.డ్యాం సేఫ్టీ రివ్యూ కమిటీ అధికారులు గోపాల్‌రెడ్డి ఎం. వెంకటేశ్వర్లు శ్రీకాంత్ తెలుగు గంగ ఎస్‌సీ. జి. సుబ్రహ్మణ్యరావు, డీఈఈ రవీంద్ర ప్రసాద్, డ్యాం డీఈఈ విజయేంద్ర బాబు ఈఈ శ్రీనివాసు కుమార్ జలాశయాన్ని పరిశీలించారు.జలాశయం భద్రతకు సంబంధించి అవసరమైన చర్యలు, నిర్వహణ అంశాలపై అధికారులతో చర్చించి, డ్యాం పరిస్థితిపై వివరాలను నమోదు చేసుకున్నారు.

# అంబేద్కర్ కాలనీ నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిరసన

## ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో 40 ఏళ్లుగా నివసిస్తున్న 45 కుటుంబాలు..

## మార్కెట్ నిర్మాణ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్




**పాయకరావుపేట, ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్:**
పాయకరావుపేట పంచాయతీ పరిధిలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న దళిత పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయడంతో పాటు శాశ్వత గృహాలు నిర్మించాలని కోరుతూ పేదలు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు.అనకాపల్లి జిల్లా పాయకరావుపేట పట్టణంలోని సర్వే నంబర్లు 95/1, 2లో ఉన్న ఈ ప్రాంతంలో సుమారు 40 ఏళు ్లగా 45 కుటుంబాలు నివసిస్తున్నాయని జిల్లా కమిటీ సభ్యుడు ఎం. సత్యనారాయణ తెలిపారు. స్థానికంగా చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కుటుంబాలు తమ నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని పలుమార్లు సంబంధిత అధికారులకు దరఖాస్తులు సమర్పించినట్లు పేర్కొన్నారు.అయితే ఇప్పటివరకు పట్టాలు, పక్కా ఇళ్ల కల్పన జరగలేదని ఆయన అన్నారు. స్తుతం మార్కెట్ నిర్మాణం పేరుతో అక్కడి భూములను ఖాళీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీనివల్ల అక్కడ నివసిస్తున్న కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.గత 14 రోజులుగా దళితులు, పేదలు పనులకు వెళ్లకుండా ఆందోళన కొనసాగిస్తున్నారని సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంబేద్కర్ కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. శాశ్వత ప్రాతిపదికన గృహాలు నిర్మించడంతో పాటు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.అదే ప్రాంతంలో మార్కెట్ నిర్మించాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు బత్తిన నాగేశ్వరావు, రత్నం, నంద, లోవకుమారి, విశాల, చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# పెద రామభద్రపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ

## సోమన్నను పరామర్శించిన చిక్కాల రామారావు



**పాయకరావుపేట ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్:**
పాయకరావుపేట మండలం పెద రామభద్రపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ త్రిపర్ణ శ్రీను తమ్ముడు సోమన్నను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గ పరిశీలకులు చిక్కాల రామారావు పరామర్శించారు.ఇటీవల ప్రమాదానికి గురైన సోమన్న కాలికి శస్త్రచికిత్స జరిగింది. చికిత్స అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన విషయం తెలుసుకున్న చిక్కాల రామారావు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కోడా కోటేశ్వరరావు, చేపల తాతాజీ, అక్కిరెడ్డి వెంకట నాగేశ్వరావు, తుంపల గోవింద్ పాల్గొన్నారు.

# తునిలో విద్యార్థులకు చెస్‌పై అవగాహన కార్యక్రమం

## జెడ్.పీ. బాలికల ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు చెస్ మెలకువలపై శిక్షణ




**తుని ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్:**
పీపుల్స్ ఎడ్యుకేటెడ్ ఫోరం––తుని ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చెస్ అవగాహన వర్క్‌షాప్‌లో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొన్నారు. తునిలోని జెడ్.పీ. బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు హాజరయ్యారు.చెస్ ఆటకు సంబంధించిన ప్రాథమిక పరిజ్ఞానం, నియమాలు, వివిధ పావుల కదలికలు, ఆటలో అనుసరించాల్సిన వ్యూహాలపై విద్యార్థులకు నిర్వాహకులు వివరించారు. ఆటను ఆడే విధానంతో పాటు ప్రత్యర్థి ఎత్తులను అంచనా వేయడం, తగిన నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.చెస్ సాధన ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, తార్కిక ఆలోచన, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నిర్ణయాలు తీసుకునే నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని నిర్వాహకులు తెలిపారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు చురుగ్గా పాల్గొని ఆటకు సంబంధించిన వివిధ అంశాలను తెలుసుకున్నారు.కార్యక్రమంలో టీ. శేషగిరి మాస్టారు, జి. రాము, ఈ. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూ వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



గుర్రంపోడ్ మండలం 30( ప్రజా న్యూస్ నెట్వర్క్) కాసారం గ్రామానికి చెందిన గోన విఘ్నేశ్వర్ రావు గారి కుమార్తె తేజ – కార్తీక్ కుమార్ గార్ల వివాహ మహోత్సవ వేడుకకు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించిన లినాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారు.ఈ కార్యక్రమంలో నాగులవంచ తిరుపతి రావు,నాగేశ్వర్ రావు, జల్ల లింగయ్య, వెలుగు శంకర్, శ్రీనివాస్ రావు, ఇంపావుల రామారావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఎర్రగట్టుతండలో వేపచెట్టు వివాదం.. ఇద్దరి మృతి

## వివాదం ముదిరి విషాదం.. ముగ్గురిపై కేసు నమోదు, దర్యాప్తు ముమ్మరం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :**
సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం ఎర్రగట్టుతండలో వేపచెట్టు విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న వివాదం తీవ్ర విషాదానికి దారితీసింది. వేపచెట్టు కారణంగా ఇరు కుటుంబాల మధ్య ఏర్పడిన విభేదాలు క్రమంగా ముదిరి చివరకు ఇద్దరి ప్రాణాలు కోల్పోయే పరిస్థితికి దారితీశాయి. మేళ్లచెరువు పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం 2026 ఆగస్టు 29వ తేదీ ఉదయం సుమారు 8.30 గంటల సమయంలో ఎర్రగట్టుతండలో అమరబోయిన వెంకటేశ్వర్లు ఇంటి వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. భూక్యా రాము, భూక్యా పెద్దబాబు, భూక్యా లక్ష్మి కుటుంబానికి చెందిన ఇంటి పరిసరాల్లో ఉన్న పెద్ద వేపచెట్టు నుంచి ఎండిన ఆకులు, కాయలు, చెట్టు నీడ తమ ఇంటి వైపు పడటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు వెంకటేశ్వర్లుకు చెట్టు తొలగించాలని గతంలో చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అయితే చెట్టు తొలగింపు విషయంలో అంగీకారం కుదరకపోవడంతో ఇరు వర్గాల మధ్య పలుమార్లు గొడవలు జరిగి గతంలో కూడా కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివాదం మరింత తీవ్రమైందని పేర్కొన్నారు. పోలీసుల ప్రెస్ నోట్ ప్రకారం, వెంకటేశ్వర్లును హత్య చేస్తే సమస్య పరిష్కారమవుతుందని ముందస్తుగా నిర్ణయించుకున్నారనే ఆరోపణలపై కేసు నమోదు చేశారు. ఘటన జరిగిన సమయంలో వెంకటేశ్వర్లు తన ఇంట్లో ఉండగా నిందితులు అక్కడికి వెళ్లినట్లు, అనంతరం ఘర్షణ చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో భూక్యా రాము, భూక్యా పెద్దబాబు, భూక్యా లక్ష్మి నిందితులుగా పేర్కొంటూ మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 170/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 333, 103(1), 61(2) రెడ్ విత్ 3(5) కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దాడిలో వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇదే సమయంలో నిందితుల తండ్రి భూక్య సైదులు ఇరు వర్గాల మధ్య గొడవలు వద్దని, విషయాన్ని పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచిస్తూ వెంకటేశ్వర్లుకు మద్దతుగా నిలిచినట్లు పోలీసులు తెలిపారు. దీంతో సైదులుపై కూడా దాడి జరిగినట్లు ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. తీవ్రంగా గాయపడిన సైదులును చికిత్స కోసం హుజూర్‌నగర్ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా, మార్గమధ్యలోనే మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఒకే ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో ఎర్రగట్టుతండలో తీవ్ర విషాదం నెలకొంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బలగాలను మోహరించి శాంతిభద్రతలను పర్యవేక్షించారు. ఘటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని పోలీసులు లోతుగా పరిశీలిస్తున్నారు. వేపచెట్టు విషయంలో ఇరు కుటుంబాల మధ్య గతంలో జరిగిన వివాదాలు, నమోదైన కేసులు, ఘటనకు ముందు జరిగిన పరిణామాలు, నిందితుల పాత్ర తదితర అంశాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు ఉపయోగించినట్లు పేర్కొన్న ఆయుధాలు, ఇతర ఆధారాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలకు పోలీసులు సిద్ధమయ్యారు. కేసు దర్యాప్తులో భాగంగా అందుబాటులో ఉన్న సాక్ష్యాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఘటనకు సంబంధించిన ఇతర ఆధారాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మునగాల సీఐ ఇన్‌చార్జ్, కోదాడ రూరల్ సీఐ ఆధ్వర్యంలో మేళ్లచెరువు ఎస్సై ఎం. నవీన్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది కేసు దర్యాప్తులో చురుకుగా వ్యవహరిస్తున్నట్లు ప్రెస్ నోట్‌లో వెల్లడించారు. చిన్నదిగా కనిపించిన వేపచెట్టు వివాదం చివరకు రెండు నిండు ప్రాణాలను బలిగొనడం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. కుటుంబాల మధ్య వివాదాలు పెరిగినప్పుడు పరస్పరం చర్చించుకోవడం, గ్రామ పెద్దల సహకారం తీసుకోవడం లేదా పోలీసులను ఆశ్రయించడం ద్వారా సమస్యను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఈ ఘటన మరోసారి తెలియజేస్తోంది. వ్యక్తిగత వివాదాలు హింసాత్మకంగా మారకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని స్థానికులు కోరుతున్నారు. ఎర్రగట్టుతండ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# క్లస్టర్-4లో సూర్యాపేట జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్

## అత్యుత్తమ పనితీరుకు డీజీపీ సీవీ ఆనంద్ ప్రశంసలు.. ఎస్పీ కొత్తపల్లి నరసింహకు ప్రశంసాపత్రం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 30, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరిచి క్లస్టర్–4 విభాగంలో ప్రథమ ర్యాంక్ సాధించింది.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, నేరాల గుర్తింపు, నిందితులకు శిక్షలు పడేలా బలమైన ఆధారాలు సేకరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం వంటి కీలక అంశాల్లో జిల్లా పోలీసులు కనబరిచిన పనితీరును గుర్తించిన రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఐపీఎస్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. మొత్తం ఎనిమిది కీలక పనితీరు సూచికలను పరిగణనలోకి తీసుకుని క్లస్టర్–4 ర్యాంకింగ్‌ను నిర్ణయించినట్లు అధికారులు తెలిపారు. చార్జ్‌షీట్ రేటు, నేరాల గుర్తింపు రేటు, శిక్షల శాతం, కేసుల సగటు దర్యాప్తు సమయం, బాధితుల ఇంటి వద్ద కేసుల నమోదు, ఈ–పెట్టీ కేసులు, ఈ–చలాన్లు, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు వంటి అంశాల్లో జిల్లా పోలీసు శాఖ సమర్థవంతమైన పనితీరు కనబరిచినట్లు పేర్కొన్నారు. విధి నిర్వహణలో జిల్లా పోలీసు సిబ్బంది చూపుతున్న అంకితభావం, క్రమశిక్షణ, నైపుణ్యం, ప్రజలకు అందిస్తున్న సేవలను డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. నేరాలను అరికట్టడమే కాకుండా కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నేరాలకు పాల్పడిన వారికి చట్టప్రకారం శిక్షలు పడేలా పోలీసులు పటిష్టమైన దర్యాప్తు చేపడుతున్నారని తెలిపారు. కేసుల దర్యాప్తులో ఆధారాలు, సాక్ష్యాలను శాస్త్రీయ పద్ధతుల్లో సేకరించి న్యాయస్థానాలకు సమర్పిస్తూ నేరస్థులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్‌లో విస్తృతంగా వినియోగిస్తూ ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ చర్యలు చేపడుతోందని ఎస్పీ కొత్తపల్లి నరసింహ ఐపీఎస్ తెలిపారు. నేరాలను ముందుగానే గుర్తించి నియంత్రించడంతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించడం జిల్లా పోలీసు సిబ్బంది సమష్టి కృషికి దక్కిన గుర్తింపని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, కేసుల సమర్థవంతమైన దర్యాప్తు విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయిలో సూర్యాపేట జిల్లా పోలీసు శాఖకు లభించిన ఈ గుర్తింపు పోలీసు సిబ్బందిలో మరింత బాధ్యతను పెంచిందని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

# జెన్ జి ఉద్యమంలో మనం కూడా భాగస్వాములు కావాలి.-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 ప్రజా న్యూస్ నెట్వర్క్ :
అఖిల భారత యువజన సమాఖ్య కుత్బుల్లాపూర్ మండల మహాసభ నేడు మఖ్దుం నగర్ సిపిఐ కార్యాలయంలో ఏ ఐ వై ఎఫ్ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. మహాసభలకు ముఖ్యతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సల్మాన్, సత్యప్రసాద్ లు పాల్గొని మాట్లాడటం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు,ప్రతి ఒక్కరికి 15 లక్షల రూపాయలు, అవినీతికి వ్యతిరేకంగా లోక్పాల్ బిల్లు వంటి వాగ్దానాలు చేసి ఎన్నికలో గెలిచి ఎలాంటి హామీలను నిలబెట్టకుండా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం లేదా తన అనుచరులైన అదానీ అంబానీకి అమ్మడం చేసి లక్షలాది మంది పొట్టగొట్టిన చరిత్ర కేవలం బీజేపీకే ఉంటుందని అన్నారు.పరీక్షల లీక్ పై ఉద్యమం చేస్తే బీజేపీ ఆర్ ఎస్ ఎస్ బత్తాయిలు వాళ్లను నక్సలైట్లని,కమ్యూనిస్టులని,దేశ ద్రోహులని ప్రచారం చెయ్యడం సిగ్గుమాలిన పనని,చివరికి వాళ్లే ప్రజలకు క్షమాపణ కోరారని అన్నారు.నీట్ ఉద్యమం ఒక గుణపాఠమని కావున ఉద్యమం చేస్తే ఏదైనా సాధ్యమని దానికి నాయకత్వం నేటి యువతనే వహించిందని అలంటి యువతను ఆదర్శ0గా తీసుకోని ఇక్కడి యువత రాజకీయాల్లోకి వచ్చి అవినీతి కబ్జాకోరుల చేతిల నుండి మన సమాజాన్ని రక్షించి మంచి నాయకులుగా,ప్రజాప్రతినిధులుగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ యువత నిర్వహించే అన్ని ఉద్యమాలకు సిపిఐ మద్దతు ఉంటుందని అన్నారు. సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్ష కార్యదర్శులుగా ప్రవీణ్ కీర్తి కోశాధికారిగా వి సురేష్ లతోపాటు తొమ్మిది మంది ని ఆఫీస్ బేరాలుగా తీసుకోవడం జరిగింది.